క్లుప్తంగా

మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం



నేలకొండపల్లి: ఇటీవల మృతిచెందిన మిత్రుడు కుటుంబానికి పూర్వ విద్యార్థులు ఆర్థిక సాయం అందించారు. నేలకొండపల్లికి చెందిన పి.రామకృష్ణ ఇటీవల మృతి చెందగా అతనితో చదువుకున్న తోటి మిత్రులు రూ.40 వేల నగదు పోగుచేసి బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. పూర్వ విద్యార్థులు కళ్యాణ్, టి.రవి, వెంకటనారాయణ, మురళీ, గంధం రామచంద్రరావు, వెంకటేశ్వర్లు, లింగయ్య, విశ్వనాథం, ఉమా, చెరుకు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, వాసం రాజేంద్రప్రసాద్, ప్రసాద్, శ్రావణ్‌కుమార్, మేకల శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టం తేవాలి

ఖమ్మంరూరల్: వ్యవసాయ కార్మికుల కోసం సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టం తేవాలని సంఘం జిల్లా అధ్యక్షుడు ఆర్.శివలింగం అన్నారు. సోమవారం సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఉపాధి కూలీలకు 200 రోజుల పనిదినాలు కల్పించాలని, రోజు కూలీ రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక కుటుంబ సభ్యులందరికీ ప్రభుత్వమే చెల్లిస్తూ జీవితబీమా ఏర్పాటు చేయాలని తెలిపారు.

వైకుంఠధామం వద్ద వివాదం

నేలకొండపల్లి: మండలంలోని చెరువుమాధారంలో వైకుంఠధామం వద్ద వివాదం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని వైకుంఠధామం వద్ద ఒక మతంకు సంబంధించిన విధంగా అంత్యక్రియలు నిర్వహిస్తుండటంతో కొంతమంది అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఇరువర్గాల వారు వాదనకు దిగారు. గ్రామ పెద్దలు, పంచాయతీ కార్యదర్శి సమక్షంలో పంచాయితీని నిర్వహించారు. ఆ మతంకు సంబంధించిన పద్ధతిలో జరుపుకోవాలి కనుక వారికి ప్రత్యేక శ్మశానవాటికను కేటాయించాలని కోరారు. గ్రామంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా చర్చలు జరిపించి సమస్యను పరిష్కరించుకోవాలని పెద్దలు సూచించారు.

పరామర్శ..

ఖమ్మంమయూరిసెంటర్: బీఆర్‌ఎస్ ఆవిర్భావ సభలో నగరంలోని మోమినాన్ బజార్‌కు చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త హుస్సేన్‌ఖాన్ కింద పడి కాలు విరగడంతో విషయం తెలుసుకున్న పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. వైద్యులతో మాట్లాడిన ఆయన హుస్సేన్‌కు మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలన్నారు. హుస్సేన్‌ను పరామర్శించిన వారిలో సిటీ గ్రంథాలయ చైర్మన్ ఆశ్రిఫ్ ఉన్నారు.

'న్యూ ఇరా' విద్యార్థికి బంగారు పతకం

ఖమ్మం సహకారనగర్: రోలర్ స్కేటింగ్ పోటీల్లో తమ విద్యార్థి వివాన్ శ్రేయస్ ప్రతిభ కనబర్చినట్లు న్యూ ఇరా విద్యాసంస్థల చైర్మన్ ఐవి రమణారావు, డైరెక్టర్ పి.భూమేశ్వరరావులు తెలిపారు. సోమవారం పాఠశాలలో విద్యార్థిని అభినందించిన అనంతరం వారు చిన్న వయస్సులోనే అద్భుత ప్రతిభ కనబర్చినట్లు బంగారు పతకం సాధించటం జరిగిందన్నారు.

'సర్వజ్ఞ' విద్యార్థిని ప్రతిభ

ఖమ్మం సహకారనగర్: నటరాజ నృత్య సమితి హైదరాబాద్ ఆధ్వర్యంలో ఈ నెల 22న జరిగిన 74వ రిపబ్లిక్ డే సెలబ్రేషన్స్‌లో తమ పాఠశాల విద్యార్థిని ప్రతిభ కనబరిచి నాట్య కిరీటి జ్ఞాపికతో పాటు ప్రశంసాపత్రం అందుకుందని సర్వజ్ఞ పాఠశాల డైరెక్టర్లు ఆర్వి.నాగేంద్రకుమార్, నీలిమలు తెలిపారు. సోమవారం పాఠశాలలో 3వ తరగతి విద్యార్థిని వై.వర్ష అభినందించారు.

ఉచిత పశువైద్య శిబిరం

రఘునాథపాలెం: మండలంలోని కామంచికాల్ పంచాయతీలో గోపాలమిత్ర పశు వైద్య శిబిరం సోమవారం సర్పంచ్ మెదరమెట్ల వెంకటరమణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ హరీష్, మెదరమెట్ల శ్రీనివాసరావు, పంచాయతీ సెక్రటరీ రాంబాబు, జంగాల ఉపేందర్, పురుషోత్తం, మెదరమెట్ల నాగేశ్వరరావు, పాటి శ్రీను, భరత్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	వాల్తేరు వీరయ్య, ధమాకా
వినోద	వారసుడు
సాయిరాం	వీరసింహారెడ్డి
ఆదిత్య	తెగింపు
శ్రీనివాస	వాల్తేరు వీరయ్య
సుందర్	వాల్తేరు వీరయ్య

- ఖమ్మం గాంధీచౌక్

ఆహ్లాదానికి అడ్డంకి..!

అధ్వానంగా రోటరీనగర్ పార్కు
- పగుళ్లతో దెబ్బతిన్న వాకింగ్‌ట్రాక్
- ఆట వస్తువుల పరిస్థితి అంతంతే..
- ప్రమాదకరంగా కంకర, ఇనుపచువ్వలు



ప్రమాదకరంగా బయటకు తేలిన కంకర ముద్దలు



పగుళ్లతో దెబ్బతిన్న వాకింగ్ ట్రాక్



విరిగిన ఊయల



బల్ల విరిగి బయటపడిన ఇనుప చువ్వలు

ఖమ్మంఅర్బన్: నగరంలోని 9వ డివిజన్ రోటరీనగర్ పార్కులో పగుళ్లు వచ్చి అధ్వానంగా మారింది. కాలనీ వాసులకు పచ్చదనంతో ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు, కొద్దిసేపు సేద తీరే విధంగా వ్యాయామపరంగా ఉపయోగపడేలా ఉండాలని ప్రభుత్వం నగరంలోని ప్రధాన కాలనీల్లో ప్రభుత్వ స్థలం ఉన్న ప్రాంతాల్లో లక్షలాది రూపాయలతో పార్కులు, ఓపెన్ జిమ్ములు ఏర్పాటు చేశారు. రోటరీనగర్‌లో అభివృద్ధి చేసిన పార్కులో వాకింగ్ ట్రాక్ దెబ్బతిని, ఎక్కడికక్కడే పగుళ్లు వచ్చాయి. ఫ్లోర్‌లో వేసిన టైల్స్ ఊడిపోయి నడవటానికి కూడా ఇబ్బందికరంగా మారింది. ఈ పగుళ్లలో ఏమైనా పాములు తదితర విషపురుగులు చేరిన కనిపించేలా లేవు. దానికి తోడు పార్కులో ఏర్పాటు చేసిన చిన్న పిల్లల ఆట వస్తువులన్నీ దెబ్బతిని ఆడటానికి ఇబ్బందికరంగా మారాయి. మరోవైపు ఆట వస్తువులు ఉన్న ప్రాంతంలో ఇసుకమొత్తం పోయి కంకర రాళ్లు తేలి ప్రమాదకరంగా మారడంతో పాటు, ఆట వస్తువులు బిగించడానికి వేసిన కాంక్రీటు కంకర ముద్ద మొత్తం బయటకు వచ్చి భయంకరంగా మారింది. పార్కులో విశ్రాంతి బల్లాలు సైతం విరిగిపోయి లోపల ఉన్న ఇనుపచువ్వలు తేలి ప్రమాదకరంగా మారాయి. ఇప్పటికైనా అధికారులు నిత్యం వేలాది మందితో రాకపోకలు సాగించే కాలనీ, దేవాలయం ఆనుకోని ఉన్న రోటరీనగర్ పార్కులో మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దాలని కాలనీ వాసులు కోరుతున్నారు. ఇదే పార్కులో గ్రంథాలయం కూడా ఉంది. దానిలో పుస్తకాలు ఏర్పాటు చేస్తే అక్కడికి వచ్చే పాఠకులు కూడా విజ్ఞానంతోపాటు, ఆహ్లాదకరంగా ఉండేలా తయారుచేయాలని కోరుతున్నారు.

ఆట వస్తువులు దెబ్బతిన్నాయి



నిత్యం పార్కులో సేద తీరేందుకు ఉదయం సాయంత్రం సేద తీరేందుకు వస్తుంటాం. మొదట్లో బాగానే ఉంది. ఇటీవల కాలంలోనే ఆట వస్తువులు దెబ్బతిన్నాయి. వాకింగ్‌ట్రాక్ కూడా ఫ్లోర్ మొత్తం ఊడిపోయి గుంతలు పడింది. విశ్రాంతి బల్లాలు దెబ్బతిన్నాయి. మరమ్మతులు చేస్తే కాలనీ వాసులతో పాటు, దేవాలయంకు వచ్చేవారికి, విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుంది.

\- పి.తిరుపయ్య కాలనీ వాసి

మరమ్మతులు చేస్తే ఉపయోగకరం



కాలనీలో ప్రజలకు ఉపయోగార్థం పార్కులు, ఓపెన్ జిమ్ములు నిర్మాణం వల్ల ఎంతో ఉపయోగకరంగా ఉంది. దెబ్బతిన్న ఆటవస్తువులు, విశ్రాంతి బల్లాలు, వాకింగ్ ట్రాక్ టైల్స్ మరమ్మతులు చేసే అందరికి ఎంతో ఉపయోకరంగా ఉంటుంది. అధికారులు పార్కుపై దృష్టి సారించాలి.

\- జి.ప్రవీణ్, స్థానికుడు

వాసవీ అమ్మవారికి ప్రత్యేక పూజలు



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం నగరంలోని గుట్టల బజార్, ట్రంక్ రోడ్డులో శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవాలయాల్లో సోమవారం సాంప్రదాయ పద్ధతుల్లో అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్లు మేళ్లచెరువు వెంకటేశ్వరరావు, యర్రం బాలగంగాధర్ తిలక్, వేద పండితులు నంద నాగేశ్వరరావు, నంద పవన్‌కుమార్, కమిటీ బాధ్యులు రేపూరి వెంకటేశ్వరరావు, యర్రం సూర్యనారాయణ, జగన్మోహన్‌రావు, శ్రీరంగం శ్రీరామ్మూర్తి, రాజా, బోజడ్ల సత్యనారాయణ, కళ్యాణి, నాగలక్ష్మీ, సీత పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో..

నేలకొండపల్లి: వాసవి మాతా ఆత్మార్పణ కార్యక్రమం సందర్భంగా మండల కేంద్రంలో శనివారం వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్లబ్ ప్రతినిధులు ఎంపీటీసీలు రేగూరి వాసవి, దోసపాటి కల్పన, దోసపాటి శేఖర్, రేగూరి హనుమంతరావు, జయశ్రీ, అశోక్, ఉషారాణి, పసుమర్తి శ్రీనివాస్, స్వాతి, సోమ శేఖర్, కొత్తా జనార్ధన్ రావు, తెల్లాకుల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

క్రీడలతో ఆత్మస్థైర్యం

కామేపల్లి(కారేపల్లి): క్రీడలు యువతలో ఆత్మస్థైర్యాన్ని నింపుతాయని కాంగ్రెస్ రాష్ట ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు బాణోతు వెంకటప్రవీణ్‌కుమార్ నాయక్‌లు అన్నారు. మండల పరిధిలోని నెమలిపురి గ్రామంలో రాంరెడ్డి వెంకటరెడ్డి జ్ఞాపకార్థం నెమలిపురి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్‌పీఎల్ సీజన్–1 క్రికెట్ టోర్నమెంట్‌లో సోమవారం ఫైనల్ మ్యాచ్ నిర్వహించారు. ఈ సందర్భంగా లో ఇల్లెందు, నెమలిపురి జట్లు తడపడగా ఇల్లెందు జట్టు విజేతగా నిలిచింది. విజేతలకు బహుమతులు అందజేశారు. పార్టీ మండలాధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి, ఉపాధ్యక్షుడు రేడబోతు గోపిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఎంపీటీసీలు రాంరెడ్డి జగన్నాథరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, మాలోతు శంకర్ నాయక్, సర్పంచ్ భూక్యా విజయమోహన్, యూత్ అధ్యక్షులు దేవండ్ల రామకృష్ణ, మాలోతు భావ్‌సింగ్, బత్తుల ఉపేందర్, ఆలోతు మోహన్, లావుడ్యా వినోద్, సపావట్ సురేష్ పాల్గొన్నారు.

సభ్యత్వ రుసుము చెల్లించాలి

ఖమ్మంలీగల్: న్యాయవాదులు తమకు సంబంధించిన సభ్యత్వ రుసుము చెల్లించేందుకు ఈనెల 31 లోపు రుసుము చెల్లించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొల్లపూడి రామారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సుభాష్ చంద్రబోస్ జయంతి



ఖమ్మం మామిళ్లగూడెం: సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఖమ్మంఅర్బన్: ఖమ్మం అర్బన్ టౌన్ బీజేపీ అధ్యక్షుడు కుమిలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమం అర్బన్ టౌన్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు దొడ్డా అరుణ, జిల్లా ఉపాధ్యక్షులు బోయినపల్లి శేఖర్, జిల్లా మైనారిటీ మోర్చా అధ్యక్షులు యాకుబ్ పాషా, ప్రసాద్, సుగుణ రమేష్, రామారావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు..

ఖమ్మం మామిళ్లగూడెం: సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో వెంకటనారాయణ అధ్యక్షతన జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్రప్రదీప్, అధికార ప్రతినిధి మార్తి వీరభద్ర ప్రసాద్‌లు బోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి, నరేష్, ఉపేందర్, బండారు శ్రీనివాసరావు, లెనిన్ కవిత, గడీల నరేష్, వెంకటనారాయణ, ఖాదర్, ఆనందు, రీగన్ తదితరులు పాల్గొన్నారు.

త్రీటౌన్‌లో...

బీజేపీ త్రీటౌన్ కమిటీ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి త్రీటౌన్ అధ్యక్షుడు కోణతం లక్ష్మీనారాయణ నివాళులర్పించారు. రవీందర్, అంకిత పాపారావు, జంగిలిరమణ, మృత్యుంజయ రావు, శంకర్ గౌడ్, ఈదుల భద్రం పాల్గొన్నారు.

కూసుమంచి: పాలేరులోని జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రిన్సిపల్ చంద్రబాబుతో పాటు ఇతర ఉపాధ్యాయులు సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో నేతాజీ చిత్రపటంతో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

సీఎం హామీ త్వరలో అమలుచేస్తా..



మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్న జర్నలిస్టులు

ఖమ్మం మయూరిసెంటర్: బీఆర్‌ఎస్ సభ సందర్భంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని త్వరలో అమలుచేసేందుకు కృషి చేస్తానని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ హామీ ఇచ్చేలా కృషి చేసిన మంత్రికి టీయూడబ్ల్యూయూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి ఆధ్వర్యాన సోమవారం కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టు సంఘాల నాయకులు రామకృష్ణ, ప్రశాంత్‌రెడ్డి, బి.రాఘవ, అమరవరపు కోటేశ్వరరావు, గుద్దేటి రమేష్‌బాబు, కొరకొప్పుల రాంబాబు, యలమందల గోపి, అశోక్, రాజేంద్రప్రసాద్, ఎం.కోటేశ్వరరావు, జానీపాషా, చక్రవర్తి, బిక్కి గోపి, బోయిన కృష్ణ, పిన్ని సత్యనారాయణ, మోహన్, వెంకటరమణ, వెంపటి నాయుడు, యాదగిరి, పానకాలు పాల్గొన్నారు.

క్రీడాపోటీల్లో 'హార్వెస్ట్' విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న రవిమారుత్, పార్వతీరెడ్డి

ఖమ్మం స్పోర్ట్స్: సీబీఎస్‌ఈ ఆధ్వర్యాన నిర్వహించిన దక్షిణ భారతదేశ స్థాయి క్రీడాపోటీల్లో నగరంలోని హార్వెస్ట్ విద్యార్థుల ప్రతిభ కనబరిచారు. ఇటీవల నార్కెట్‌పల్లిలో జరిగిన ఆర్చరీ టోర్నీలో పాఠశాల విద్యార్థి హస్నా ప్రథమస్థానంలో నిలిచి జాతీయ పోటీలకు అర్హత సాధించగా, వాలీబాల్ దక్షిణ భారత టోర్నీలో బాలిబాలికల జట్లు ప్రతిభ చాటాయి. అలాగే, నెల్లూరు జరిగిన బాస్కెట్‌బాల్ పోటీల్లో బాలుర జట్టు సత్తా చాటి బహుమతులు దక్కించుకుంది. ఈమేరకు విద్యార్థులను సోమవారం కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపాల్ ఆర్.పార్వతిరెడ్డి అభినందించారు.

వీహెచ్‌పీ ప్రధాన కార్యదర్శిగా కృష్ణ



ఖమ్మంగాంధీచౌక్: విశ్వ హిందూ పరిషత్‌జిల్లా ప్రధాన కార్యదర్శిగా బొడ్డు కృష్ణను రాష్ట కమిటీ నియమించింది. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన వీహెచ్‌పీ రాష్ట కమిటీ సమావేశంలో తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన బొడ్డు కృష్ణను ఖమ్మం జిల్లా సంస్థ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు సురేందర్ రెడ్డి, పండరీనాథ్‌లు అప్పగించారు. కృష్ణను వీహెచ్‌పీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించటం పట్ల సంఘ ప్రతినిధులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ.. బాధ్యతలు అప్పగించిన రాష్ట కమిటీ ప్రతినిధులకు, జాతీయ కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

కూసుమంచి: ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం సీఐ కంది జితేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. జేవీఆర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శేఖర్‌రెడ్డి, కూసుమంచి హైస్కూల్‌లో హెచ్‌ఎం విక్రమ్‌రెడ్డి క్యాలెండర్లను ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, ఉపాధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

ధర్నా పోస్టర్లు..

ఖమ్మం మామిళ్లగూడెం: తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాల సాధనకు ఫిబ్రవరి1న కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నా పోస్టర్లను సోమవారం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో ఆవిష్కరించారు. సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పుల్లయ్య, వెంకన్న, ఉపాధ్యక్షుడు పటేల్, విజయ్, కోటేశ్వరరావు, వీరబాబు, ప్రభాకర్, శ్రీనివాస్, రామదాసు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

మానవత్వం ఇమిడి ఉన్న 'కంటి వెలుగు'

- దృష్టి లోపం లేని సమాజాన్ని నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



పాత మున్సిపల్ భవనంలో బస్తీ దవాఖానాను ప్రారంభిస్తున్న మంత్రి పువ్వాడ, తదితరులు



సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి

ఖమ్మంమయూరిసెంటర్/రఘునాథపాలెం: దృష్టి లోపంతో ఎవరూ బాధపడకుండా చూస్తూనే అంధ రహిత సమాజాన్ని నిర్మించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ 'కంటి వెలుగు' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని.. ఇది మానవత్వం ఇమిడి ఉన్న గొప్ప కార్యక్రమమని రాష్ట రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. పాత మున్సిపల్ కార్యాలయం భవనంలో ఏర్పాటుచేసిన కంటివెలుగు శిబిరంతో పాటు బస్తీ దవాఖానాను కలెక్టర్ వీ.పీ.గౌతమ్‌తో కలిసి మంత్రి సోమవారం ప్రారంభించారు. అలాగే, రఘునాథపాలెం మండలం బుడిడంపాడులో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి ఆయా కార్యక్రమాల్లో మాట్లాడారు. ప్రపంచంలోనే మరెక్కడా లేనివిధంగా ప్రజలందరికీ కంటి పరీక్షలు నిర్వహించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెండో విడతలో భాగంగా జిల్లాలో 18ఏళ్లు పైబడిన 12లక్షల మందికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అద్దాలు ఇస్తారని తెలిపారు. కాగా, ప్రతి ఒక్కరు నేత్ర పరీక్షలు చేయించుకునేలా సిబ్బంది అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమాల్లో మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, డీఎంహెచ్‌ఓ మాలతి, సుడా చైర్మన్ విజయ్, ఎంపీపీ మాలోత్ గౌరితో పాటు గుత్తా రవి, మీరా సాహెబ్, డాక్టర్ నిలోహన, వల్లభనేని సత్యవతి, అప్పారావు, తుమ్మలపల్లి మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

6వ డివిజన్‌లో 'వాడవాడకు పువ్వాడ'

ఖమ్మంఅర్బన్: ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు చేపట్టిన 'వాడవాడకు పువ్వాడ' కార్యక్రమంలో భాగంగా నగరంలోని ఆరో డివిజన్‌లో రాష్ట మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సోమవారం పర్యటించారు. ఉదయం 8గంటలకే డివిజన్‌కు చేరుకున్న మంత్రి.. ప్రశాంతినగర్‌లో ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీ ప్రజలు సీసీ రోడ్డు నిర్మాణ విషయమై విన్నవించగా, తక్షణమే నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్, కమిషనర్ ఆదర్శ్ సురభి, డిప్యూటీ కమిషనర్ మల్లేశ్వరి, కార్పొరేటర్లు నాగండ్ల కోటి, దండా జ్యోతిరెడ్డి, కోలేటి రాధాకృష్ణ, గుద్దేటి మాధవరావు పాల్గొన్నారు.

కాగా, నూతన కలెక్టరేట్‌కు వచ్చిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను రేషన్ డీలర్ల సంఘం జిల్లా బాధ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బానోతు వెంకన్న, షేక్ జానీమియా, నాయకులు దర్గయ్య, వెంకట్‌రెడ్డి, నాగేశ్వరరావు తదితరులు మంత్రితో పాటు కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ మధుసూదన్‌ను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

కోలాట విభాగంలో నంది పురస్కారం

తిరుమలాయపాలెం: మండలంలోని తెట్టెలపాడు గ్రామానికి చెందిన కోలాట కళాకారుడు పేరాల శ్రీకాంత్‌కి నంది పురస్కారం లభించింది. సంక్రాంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కోదాడలో శ్రీ వాగ్దేవి సంగీత కళా నృత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో నంది పురస్కారాలు ఎంపిక చేశారు. ఈ మేరకు ఆదివారం సూర్యాపేటలో అంతర్జాతీయ నాట్యాచార్యులు డాక్టర్ శ్రీనివాసరావు చేతుల మీదుగా శ్రీకాంత్‌కి పురస్కారం అందజేశారు.

నిందితులను శిక్షించాలి

ఖమ్మం మామిళ్లగూడెం: దళిత న్యాయవాద దంపతులపై దాడిచేసిన వారిని వెంటనే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ డాక్టర్ కేవీ.కృష్ణారావు కోరారు. సోమవారం వివిధ సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పువ్వాడ ఉదయ్ నగర్‌లో రెండెకరాల ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని విజ్ఞప్తి చేశారు. గుంతేటి వీరబద్రం, సంజీవరావు , భద్రూనాయక్, కృష్ణారావు, సతీష్‌నాయక్, ఉపేంద్ర నాయక్, రమ్య, మైనార్టీ నాయకులు రెహమాన్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి


ఖమ్మం మామిళ్లగూడెం: తమ సమస్యలు పరిష్కరించాలని నగర ఫ్రూట్ మర్చంట్ అసోసియేషన్ కోరింది. సోమవారం కస్బాబజార్ సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో గౌరవాధ్యక్షుడు షేక్ జానీమియా మాట్లాడుతూ... ఫ్రూట్ మర్చంట్ షాపులకు అద్దెలు కట్టలేక అనేక రకాల ఇబ్బందులు పడుతున్నట్లు అన్నారు. తమ మొర గతంలో డీఆర్‌డీఏ కార్యాలయం వెనుక కేటాయించిన స్థలం సరిపోదని మొత్తం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు అంజయ్య, కార్యదర్శి శ్రీనివాసరావు, గౌరవ సలహాదారుడు మల్లికార్జునరావు, సభ్యులు శ్రీను పాల్గొన్నారు.

స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి

ఖమ్మంమయూరిసెంటర్: స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం సమగ్ర ఖర్చులపై 50 శాతం లాభం కలిపి కనీస మద్దతు ధరలు నిర్ణయించి కనీస మద్దతు ధరల చట్టం వెంటనే అమలులోకి తీసుకురావాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐపీకేఎస్, ఏఐపీకేఎంఎస్ నిర్మాణ జనరల్ బాడీ సమావేశం సోమవారం స్థానిక రామనరసయ్య విజ్ఞాన కేంద్రంలో మలీదు నాగేశ్వరరావు, ఆర్ శివలింగం, కె.అర్జున్‌రావుల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా మలీదు నాగేశ్వరరావు, ఆవుల వెంకటేశ్వర్లుతో పాటు 19 మందితో, ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా ఆర్ శివలింగం, బందెల వెంకయ్యలతో పాటు 17 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బందెల వెంకయ్య, నాగేశ్వరరావు, లాజర్, కీలోతు లక్ష్మణ్, పాశం అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కోటమైసమ్మతల్లి హుండీ లెక్కింపు

కామేపల్లి(కారేపల్లి): మండల పరిధిలోని కొత్తలింగాల శ్రీ కోటమైసమ్మతల్లి దేవాలయం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ ఆర్.సమత, ఈఓ నల్లమోతు శేషయ్య ఆధ్వర్యంలో ఒక నెల రోజుల హుండీ ఆదాయాన్ని లెక్కించగా రూ.27,373లు వచ్చింది. ఈ కార్యక్రమంలో అర్చకులు బి.వెంకటపుల్లయ్య, సిబ్బంది తోటకూరి సత్యనారాయణ, ప్రభాకర్, ఉపసర్పంచ్ ఆర్.చిన్నవెంకటేశ్వర్లు, జూనియర్ అసిస్టెంట్ బి.వరప్రసాద్ పాల్గొన్నారు.



హుండీ లెక్కిస్తున్న దృశ్యం

వితరణ..

కామేపల్లి(కారేపల్లి): మండల పరిధిలోని ఊటవాగు ప్రాజెక్టు వద్ద నివసిస్తున్న గొత్తికోయల విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, ఆట వస్తువులు, దుప్పట్లను టీఎస్ యూటీఎఫ్, గ్రేస్ సర్వీసెస్ సొసైటీ ఖమ్మం ఆధ్వర్యంలో సోమవారం వితరణగా అందజేశారు. ఎంఈఓ కొత్తపల్లి వెంకటేశ్వర్లు, యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి వట్టికొండ శ్రీనివాసరావు, కందూరు వెంకటరెడ్డి, దీవెల కోటేశ్వరరావు, జక్కుల వెంకటేశ్వర్లు, కుమారస్వామి, సీఆర్పీలు సూరిబాబు, రమేష్, బాలాజీ, సక్రం పాల్గొన్నారు.

యువత ఉద్యమించాలి

ఖమ్మంరూరల్: మహనీయులను యువత ఆదర్శంగా తీసుకుంటూ సమస్యలపై ఉద్యమించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బషీరుద్దీన్ తెలిపారు. సోమవారం మండలంలోని వరంగల్‌క్రాస్‌రోడ్డులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడగా విజయ్, టి.వెంకటేశ్వర్లు, నరేష్‌రెడ్డి, గురవయ్య, భాస్కర్‌రావు, అనీష్, జి.సిద్దు, మల్లయ్య పాల్గొన్నారు.

మతోన్మాద దాడులను అరికట్టాలి

ఖమ్మం మామిళ్లగూడెం: మతోన్మాద దాడులను అరికట్టాలని స్వేచ్ఛ జేఏసీ రాష్ట్ర నాయకులు నామాల ఆజాద్, పి.నాగిరెడ్డి కోరారు. కోటగిరి మండల కేంద్రంలో ఉపాధ్యాయుడు మల్లి కార్జునరావుపై దాడికి జెడ్పీ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట మానవహారం నిర్వహించి, నిరసన తెలిపారు. సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్, మేకల శ్రీనివాస్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మనోహర్, డీఓ డబ్ల్యూవో జిల్లా కార్యదర్శి ఝాన్సీ, టీపీటీఎఫ్ కార్యదర్శి విజయ్, పీడీఎస్‌యూ కార్యదర్శి మస్తాన్, పీవైఎల్ కార్యదర్శి రాకేష్, రమేష్, కనకరాజు, వెంకటేశ్, లక్ష్మీనారాయణ, జితేందర్, చందు, సాగర్, ఉమాశంకర్, మోహన్‌రావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

కూసుమంచి: కూసుమంచిలోని విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా, నడిగూడెం మండలం, వల్లాపురం గ్రామానికి చెందిన కూలీలు మండలంలోని చేగొమ్మ గ్రామంలో మిర్చి కోతకు వెళ్లి బైక్‌పై ఇంటికి వెళుతుండగా అదుపుతప్పి కిందపడి తీవ్ర గాయాలయ్యాయి. వారిని స్థానికులు 108లో ఆస్పత్రికి తరలించారు.

మహిళ అదృశ్యం

నేలకొండపల్లి: రోజు మాదిరిగా సుతారి పనికి వెళ్లిన తిరిగి ఇంటికి రాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. మండలంలోని అజయ్‌తండాకు చెందిన వివాహిత భర్తకు దూరమై కుటుంబ సభ్యుల వద్ద ఉంటోంది. ప్రతిరోజు సూర్యాపేట జిల్లా కోదాడలో సుతారి పనులకు వెళ్లే ఆమె ఆదివారం సాయంత్రం చెరువుమాధారం క్రాస్ వద్ద దిగి ఆటోలో వెళ్లిపోయింది. రాత్రయినా ఆమె ఇంటికి రాకపోవడంతో గ్రామస్తులు పరిసర ప్రాంతాల్లో గాలించినా ఆచూకీ లేకపోవడంతో ఆమె సోదరి పోలీసులకు ఫిర్యాదు చేశారు.